
ఐనవోలు: పందిరిలో బతుకమ్మ ఆడుతున్న ఆడపడుచులు, మహిళలు


కొత్తపేటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

# సద్దుల సంబురం

- ఊరూరా అంబరాన్నంటిన బతుకమ్మ వేడుకలు
- ఉత్సాహంగా ఆడిపాడిన మహిళలు
- ప్రత్యేక ఏర్పాట్లు చేసిన గ్రామ పంచాయతీలు
- బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు

వర్ధన్నపేట/రాయపర్తి/పర్వతగిరి/హసన్‌పర్తి/ఐనవోలు, అక్టోబర్ 22 : సద్దుల బతుకమ్మ వేడుకలను ఆదివారం మహిళలు అన్ని గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఉదయం మహిళలు ఇళ్లల్లో తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చుకున్నారు. బతుకమ్మ, గౌరమ్మలకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం బతుకమ్మలతో సామూహికంగా చెరువు కట్టల వద్దకు చేరుకున్నారు. అక్కడ తెలంగాణ సంస్కృతీసంప్రదాయాలకు ప్రతీకగా సంబురంగా ఆడిపాడారు. అనంతరం వాయినాలు ఇచ్చిపుచ్చుకుని బతుకమ్మలను నిమజ్జనం చేశారు. గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించారు. వర్ధన్నపేట పట్టణంలోని రంగలీలా మైదానంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా డీజే, విద్యుద్దీపాలను ఏర్పాటు చేశారు. రాయపర్తి మండల కేంద్రంలోని మంచినీళ్ల చెరువు వద్ద సర్పంచ్ గారె నర్సయ్య సారథ్యంలో బతుకమ్మల నిమజ్జనం కోసం ప్రత్యేక ఏర్పాటు చేయించారు. స్థానిక ఎస్సై దేశిని విజయ్‌కుమార్ బందోబస్తు నిర్వహించారు. పర్వతగిరి మండలంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. హసన్‌పర్తి మండలంలోని నాగారంలో ఆదివారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఐనవోలు మండల వ్యాప్తంగా మహిళలు సద్దుల బతుకమ్మను ఆదివారం వైభవంగా నిర్వహించుకున్నారు. ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


కాశీబుగ్గ : బతుకమ్మ పేరుస్తున్న రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షురాలు లలితాకుమార్ యాదవ్


మణికంఠకాలనీలో బతుకమ్మలతో మహిళలు


రాయపర్తిలోని మంచినీళ్ల చెరువు వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు


పర్వతగిరిలో బతుకమ్మలతో వెళ్తున్న మహిళలు


హసన్‌పర్తి : బతుకమ్మలతో వస్తున్న గౌరు తిరుపతిరెడ్డి కుటుంబ సభ్యులు


ఐనవోలు మండల కేంద్రంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


వర్ధన్నపేటలో బతుకమ్మలతో వెళ్తున్న మహిళలు

## మహాగౌరీదుర్గ అలంకరణలో భ్రమరాంబికాదేవి



ఐనవోలు, అక్టోబర్ 22 : ఐనవోలు భ్రమరాంబికాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం భ్రమరాంబికాదేవి 'మహాగౌరి' దుర్గ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉపప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్, వేదాపారాయణదారు పురుశోత్తమ శర్మ, విక్రాంత్ వినాయక్‌జోషి, పురోహిత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్‌శర్మ, ఐనవోలు మధుకర్‌శర్మ, అర్చకులు నరేశ్‌శర్మ, మధు శర్మ, భానుప్రసాద్‌శర్మ, శ్రీనివాస్, దేవేందర్ పాల్గొన్నారు.

## గుంతలను పూడ్చిన బీఆర్‌ఎస్ నాయకులు

పర్వతగిరి, అక్టోబర్ 22 : పర్వతగిరి–వరంగల్ ప్రధాన రహదారిలోని జమాల్‌పురం గ్రామం వద్ద కల్వర్టు ప్రాంతంలో రోడ్డు గుంతలమయంగా మారడంతో ప్రయాణికులు ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సర్పంచ్ పిడుగు రేణుక ఆదివారం మొరం పోయించి గుంతలు పూడ్చారు. అంతేకాకుండా మాజీ సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్, బీఆర్‌ఎస్ నాయకులు పిడుగు సాయిలుతో కలిసి శ్రమదానం చేసి దారిని చదును చేశారు. దీంతో స్థానికులు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.


3వ డివిజన్ కొత్తపేటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


3వ డివిజన్ రాఘవేంద్ర ఆర్టీసీ కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

## బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అరూరి

హసన్‌పర్తి, అక్టోబర్ 22 : మండలంలోని సద్దుల బతుకమ్మ వేడుకలు ఆదివారం వైభవంగా జరిగాయి. ప్రతి గ్రామంలో మహిళలు పెద్దఎత్తున పాల్గొని బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. జయగిరిలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు ఎమ్మెల్యే అరూరి రమేశ్ ముఖ్య అతిథిగా హాజరై మహిలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో మహిళలు ఆడే గొప్ప పండుగా బతుకమ్మ అని తెలిపారు. బతుకమ్మ వేడుకలకు సర్కారు పెద్దపీట వేసిందని సూచించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రేనెకుంట్ల సునీత, వైస్ ఎంపీపీ బండా రత్నాకర్‌రెడ్డి, సర్పంచ్ బొల్లవేణి రాణీరాజు, ఎంపీటీసీ పల్లె విజయాచంద్రకుమార్, ఉపసర్పంచ్ రమేశ్, పాక్స్ చైర్మన్ రమేశ్, పంజాల కుమార్, మహిళలు పాల్గొన్నారు.

## మన సంస్కృతీసంప్రదాయాలను కాపాడాలి

### 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షీభారాణీఅనిల్

కాశీబుగ్గ : తెలంగాణ సంస్కృతీసంప్రదాయాలను కాపాడి ముందు తరాలకు అందించే బాధ్యత మనందరి పై ఉందని 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షీభారాణీఅనిల్ అన్నారు. ఆదివారం 3వ డివిజన్‌లోని కొత్తపేట, ఆరపల్లి, రాఘవేంద్ర ఆర్టీసీ కాలనీలో బతుకమ్మ సంబురాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు నేరేళ్ల రాజు, కొత్తపేట అధ్యక్షుడు బొచ్చు రాజు, ప్రధాన కార్యదర్శి నేరేళ్ల భిక్షపతి పాల్గొన్నారు. నగరంలోని 3వ డివిజన్ పైడిపల్లిలో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షురాలు ఎల్లావుల లలితాయాదవ్ పాల్గొని మాట్లాడుతూ సీఎం కేసీఆర్ వచ్చిన తరువాతనే బతుకమ్మకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని అన్నారు. 14వ డివిజన్ మణికంఠకాలనీ, ఎస్ఆర్‌నగర్, బాలాజీనగర్, ఎన్టీఆర్‌నగర్‌లో స్థానిక మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్నారు.